క్లుప్తంగా

ముందస్తు రక్షాబంధన్



నర్సంపేట : ఏబీవీపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో స్థానిక కళాశాలల్లో మంగళవారం ముందస్తు రక్షాబంధన్ వేడుకలు నిర్వహించారు. విద్యార్థినులు విద్యార్థులకు రాఖీ కట్టి సందడి చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జిల్లా కన్వీనర్ భానోతు శ్రావణ్ కుమార్ మాట్లాడారు. రక్షాబంధన్ ప్రాశస్త్యాన్ని వివరించారు. కార్యక్రమంలో నాయకులు సంతోశ్, ఓంప్రకాశ్, గణేశ్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

దుగ్గొండి : మండలంలోని తొగర్రాయికి చెందిన పలువురు బీఆర్ఎస్ కార్యకర్తలు చల్ల వేణువర్ధన్‌రెడ్డి, చెల్పూరి రాజేందర్, గద్దల భిక్షపతి, తుమ్మలపెల్లి మధు, యార రాంరెడ్డి, హన్మకొండ నాగరాజు, కస్తూరి శ్రీనివాస్, చెల్పూరి సది, కొత్తపల్లి మల్లయ్య, సింగనబోయిన కుమారస్వామి, రవి ఆ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో మంగళవారం చేరగా వారికి నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాధవరెడ్డి మాట్లాడారు. కార్యకర్తలకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నర్సంపేట అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చుక్క రమేశ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు రాస చేరాలు, తదితరులు పాల్గొన్నారు.

108 కలశాలతో పూజ



దుగ్గొండి : మండలంలోని నాచినపల్లిలోని పోచమ్మకు ఆలయ నిర్మాణకర్త మట్ట సుజాత రాజు దంపతులు మంగళవారం 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయంలోని పోచమ్మ తల్లి విగ్రహానికి అభిషేకం చేశారు. మహాహోమం చేపట్టారు. కార్యక్రమంలో అర్చకులు యెదుగురి రమేశ్‌మూర్తి, నాగేందర్, గ్రామస్తులు కొండ్లె ప్రకాశ్, నూటెంకి జయ, ఇజ్జగిరి కుమారస్వామి, సాంబయ్య, మట్ట ఇజ్జయ్య, ములుక నర్సింహారాములు, కాసిడి అజయ్, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం



నర్సంపేట : పట్టణంలోని గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వేములపల్లి సుబ్బారావును కేంద్ర ప్రభుత్వ గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భంగా యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మొగిలిచర్ల సందీప్, ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు చింతం సిద్ధూ మంగళవారం శాలువాతో సన్మానించారు. అనంతరం సందీప్, సిద్ధూ మాట్లాడారు. సుబ్బారావు విద్యార్థులకు అందిస్తున్న సేవలను అభినందించారు. పేద విద్యార్థులకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు.

సెర్ప్ ఉద్యోగులకు..



గీసుకొండ : మండలంలోని ప్రగతి మండల సమాఖ్య కార్యాలయంలో సెర్ప్ సీసీగా ఉద్యోగ విరమణ పొందిన గడ్డి అశోక్‌ను, ఐనవోలు మండలానికి బదిలీ అయిన క్రమంలో ఏపీఎం సురేశ్‌కుమార్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా సమాఖ్య అధ్యక్షురాలు గట్టు రాధిక అధ్యక్షత వహించి మాట్లాడారు. సెర్ప్ ఉద్యోగుల సేవలను అభినందించారు. పొదుపు సంఘాల బలోపేతానికి కృషి చేశారని తెలిపారు. కార్యక్రమంలో సీసీలు కోల శోభ, కక్కెర్ల సుజాత, సమాఖ్య మండల కార్యదర్శి శారద, సెర్ప్ ప్రతినిధులు శిల్ప, జయంతి, నాగరాజు, వీఏఏలు జనార్దన్, రవి, రాజు, నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

పురాతన పెద్ద బ్రిడ్జిని పునర్నిర్మించాలి

పర్వతగిరి : మండలంలోని కల్లెడ గ్రామంలోని పురాతన కాలం నాటి పెద్ద బ్రిడ్జిని వెంటనే పునర్నిర్మింపజేయాలని కోరుతూ తహసీల్దార్‌కు గ్రామస్తులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. అనంతరం సమస్యను తహసీల్దార్‌కు గ్రామస్తులు వివరించారు. గ్రామంలోని ఇళ్ల మధ్యలో ఉన్న పురాతన కాలం నాటి పెద్ద బ్రిడ్జి నుంచి కల్లెడ చెరువు మత్తడి ద్వారా నీరు ప్రవహించడంతో పరిసరాల్లోని ఇళ్లకు ప్రమాదం పొంచి ఉందన్నారు. రాకపోకలకు ఇబ్బంది పడాల్సి వస్తోందని చెప్పారు. పాత బ్రిడ్జి స్థానంలో కొత్తది నిర్మించి చెరువు మత్తడి నుంచి ఆకేరు వాగు వరకు సైడ్‌వాల్స్ ఏర్పాటు చేయాలని కోరారు.

అసంపూర్తిగా స్కూళ్ల అభివృద్ధి

- నిలిచిన 'మన ఊరు–మన బడి' పనులు

దుగ్గొండి : 'మన ఊరు–మన బడి' పథకంలో భాగంగా ప్రభుత్వ స్కూళ్లలో చేపట్టిన అభివృద్ధి అసంపూర్తిగా నెలకొంది. గత ప్రభుత్వం ఈ పథకం కింద మండలంలోని 15 పాఠశాలలను ఎంపిక చేసి అదనపు తరగతి గదులు, డైనింగ్ హాల్, ప్రహరీ, మూత్రశాలలు, మరుగుదొడ్లు, తదితరాల నిర్మాణం చేపట్టిన విషయం తెలిసిందే. నాటి ప్రభుత్వం టెండరు ప్రక్రియ పూర్తి చేసి పనులు చేపట్టింది. మండలంలోని మల్లంపల్లి ప్రాథమిక పాఠశాల, తొగర్రాయి హైస్కూల్ పనులు నూరు శాతం పూర్తి కాగా మిగతా 13 స్కూళ్లలో సుమారు 70 శాతం పనులు పూర్తి అయినట్టు గణాంకాలు చెబుతున్నాయి. ప్రభుత్వం కేటాయించిన నిధులను సకాలంలో విడుదల చేయకపోవడంతో బిల్లులు అందక కాంట్రాక్టర్లు పనులు నిలిపేశారు. నాటి నుంచి ప్రభుత్వం, సంబంధిత శాఖల అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలో అసంపూర్తిగా ఉన్న అదనపు గదులు, డైనింగ్ హాళ్లు ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారినట్టు పలువురు బహిరంగంగానే వ్యాఖ్యానిస్తున్నారు. విద్యార్థులకు మెరుగైన వసతుల కల్పన పేరుతో చేపట్టిన పనులను మధ్యలోనే వదిలేయడంపై విద్యార్థుల తల్లిదండ్రులు, మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



లక్ష్మీపురం హైస్కూల్‌లో చేపట్టిన డైనింగ్ హాల్

ఉన్నతాధికారులకు నివేదించాం



మండలంలోని 13 పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులు అసంపూర్తిగా మిగిలిపోయాయి. వాటి పురోగతిని పాఠశాలల వారీగా ఉన్నతాధికారులకు నివేదించాం. మిగిలిపోయిన పనులకు సంబంధించి నిధులు మంజూరు చేయించే దిశగా చొరవ తీసుకుంటున్నాం. ఉన్నతాధికారుల సహకారంతో త్వరలో పనులు పూర్తి చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొస్తాం.

– వెంకటేశ్వర్లు, ఎంఈఓ

దేవాదుల నీటితో చెరువులను నింపాలి



జాతీయ రహదారిపై బైఠాయించిన బీజేపీ, బీఆర్ఎస్ నాయకులు, రైతులు

- బీజేపీ అధికార ప్రతినిధి మహేందర్‌రెడ్డి

వర్ధన్నపేట : ఆశించిన మేరకు వర్షాలేక రైతులు ఇబ్బంది పడుతున్న క్రమంలో మండలంలోని చెరువులను దేవాదుల నీటితో నింపాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక బీజేపీ, బీఆర్ఎస్ నాయకులతో కలిసి రైతులు మండల కేంద్రంలోని వరంగల్–ఖమ్మం రహదారిపై మంగళవారం బైఠాయించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్‌రెడ్డి మాట్లాడారు. సరైన వర్షాల్లేని ప్రస్తుత తరుణంలో వరి నాట్లు వేసినా ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. భూగర్భ జలాలు కనిష్ట స్థాయికి చేరుకోగా బోర్లు, బావుల్లోనూ నీళ్లు లేని దుస్థితి నెలకొందని వివరించారు. దేవాదుల నీటి పైనే ఆధారపడిన రైతుల ఆవేదనను స్థానిక ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆందోళన వెలిబుచ్చారు. అన్ని గ్రామాల్లోని చెరువులకు దేవాదుల నీటిని అందించేలా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి జడ సతీశ్, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి పింగిళి సంపత్‌రెడ్డి, బూత్ అధ్యక్షుడు పింగిలి రాజేందర్ రెడ్డి, కడారిగూడెం మాజీ సర్పంచ్ మంద సతీశ్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



నల్లబెల్లి : సమాజంలోని ప్రతిఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని డీసీఎస్ఓ కృష్ణయ్య కోరారు. మండలంలోని కొండాయిల్‌పల్లిలోని శివశంకర రైస్ మిల్లులో మంగళవారం అధికారులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని సూచించారు. భవిషత్ తరాలకు స్వచ్ఛమైన వాతవరణం అందించేలా హరితహారం చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో తహసీల్దార్ కృష్ణ, డిప్యూటీ తహసీల్దార్లు సంధ్యారాణి, మధుసూదన్, కిరణ్‌కుమార్, మిల్లు యజమాని మామిండ్ల వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పత్తిపంటపై గడ్డిమందు పిచికారీతో రైతుకు నష్టం

రాయపర్తి : మండలంలోని గన్నారంలో రైతు అబ్బరబోయిన రవికుమార్‌కు చెందిన దాదాపు 10 గుంటల భూమిలోని పత్తి పంటపై గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి మందు పిచికారీ చేయడంతో ఆయన నష్టపోయారు. పత్తి మొక్కలు మాడిపోయాయి. బాధ్యులను గుర్తించి చర్యలు తీసుకోవడంతోపాటు తనకు న్యాయం చేయాలని కోరుతూ బాధిత రైతు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనంతరం మీడియా ఎదుట గోడు వెళ్లబోసుకున్నాడు. తన చేనులోని పత్తి పంటపై గడ్డి మందు కొట్టడంతో దాదాపు పది గుంటల భూమిలో మొలిచిన పత్తి మొక్కలు మాడిపోయాయని ఆవేదన వ్యక్తం చేశాడు. పాత కక్షలతోనే పత్తి పంటపై గడ్డిమందు కొట్టారని అనుమానం వ్యక్తం చేశాడు.

కాంగ్రెస్ పాలనలోనే పేదల అభివృద్ధి

- బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేశ్

నర్సంపేట : కాంగ్రెస్ పాలనలోనే పేదల అభివృద్ధి జరుగుతుందని నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేశ్ యాదవ్ తెలిపారు. చెన్నారావుపేటలో బొబ్బ యాదమ్మ చేపట్టిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి మంగళవారం ఆయన ముగ్గు పోసి పనులను ప్రారంభించి యాదమ్మకు ఇందిరమ్మ ఇంటి మంజూరు పత్రం అందజేశారు. అనంతరం రమేశ్ మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ హయాంలోనే పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించినట్లు తెలిపారు. బీఆర్ఎస్ పేదలను విస్మరించి మోసపూరిత పాలన సాగించిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేదల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు గుగులోతు ఈర్యానాయక్, మండల కార్యదర్శి చెవ్వ వెంకన్న, బీసీ సెల్ మండల కార్యదర్శి చెవ్వ సంపత్, ఎస్టీ సెల్ మండల ఉపాధ్యక్షుడు గుగులోతు నాని, సీనియర్ నాయకులు మెంతుల రమేశ్, చెవ్వ బక్కన్న, జయేందర్‌రెడ్డి, నన్నెబోయిన భిక్షపతి, కంది నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



లబ్ధిదారుకు మంజూరు పత్రం ఇస్తున్న రమేశ్

పరామర్శ

వర్ధన్నపేట : మండలంలోని ఇల్లందకు చెందిన పోశాల సారంగపాణి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని స్థానిక మాజీ ఎమ్మెల్యే, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ మంగళవారం పరామర్శించారు. తొలుత సారంగపాణి చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో స్థానిక ఎన్నికల మండల కన్వీనర్ రాయపురపు కుమారస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు కొండేటి సత్యం, నాయకులు పెద్దూరి రాజకుమార్, చీపుర వెంకటస్వామి, కొట్టూరి రవి, మల్లెపాక దూడయ్య, యువ మోర్చా మండల అధ్యక్షుడు పెండోట మహంత్, తదితరులు పాల్గొన్నారు.

నివాళి

నర్సంపేట : చెన్నారావుపేట మండలంలోని పత్తినాయక్‌తండా చెందిన జాటోతు మాను అనారోగ్యంతో మృతి చెందగా ఆయన మృతదేహానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిద్ధన రమేశ్, నాయకులు మంగళవారం పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బండి హరీశ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ చీర అశోక్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయం



నర్సంపేట : విద్యార్థినికి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి సరోజ

- పీహెచ్‌సీ వైద్యాధికారి సరోజ

నర్సంపేట : విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా వైద్యశాఖ ఆధ్వర్యంలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయాల్లో (కేజీబీవీ) కిశోర రక్ష వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్టు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) వైద్యాధికారిని సరోజ తెలిపారు. స్థానిక విద్యాలయంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూప్, షుగర్, థైరాయిడ్, కంటి పరీక్ష, రక్తలేమి, తదితర పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సరోజ మాట్లాడారు. విద్యార్థులు వ్యక్తిగత, పరిసరాల శుభ్రత పాటించాలని సూచించారు., ఆహార నియమాలు పాటించాలని చెప్పారు. కార్యక్రమంలో సీహెచ్ఓ భద్రయ్య, డాక్టర్ వినోద్‌కుమార్, డాక్టర్ సహజ, విద్యాలయ ప్రత్యేక అధికారి మెట్టుపల్లి జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

రాయపర్తి : మండలంలోని తిర్మలాయపల్లిలోని కేజీబీవీలో నిర్వహించిన వైద్యశిబిరంలో పల్లె దవాఖానా వైద్యాధికారి శ్రావణి మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూనే చదువులో రాణించాలని సూచించారు. రాయపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి జునైద్ ఖాన్ విద్యార్థులకు సూచనలు అందించారు. కార్యక్రమంలో వైద్యులు హరికృష్ణ, అన్వేశ్, హరిణి, అనిత, అనూష, మహేశ్, సూపర్‌వైజర్లు శ్యాంసుందర్, రవీందర్, శోభ, ల్యాబ్ టెక్నీషియన్ ప్రభాకర్, ఏఎన్ఎంలు, ఆశకార్యకర్తలు రజియా, శోభ, రాణి, వనిత, రాధ, మమత, భాగ్యలక్ష్మి, రాధిక, రాజేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : తిర్మలాయపల్లిలో..

సంగెం : మండల కేంద్రంలోని కేజీబీవీలో పీహెచ్‌సీ వైద్యులు విద్యార్థినులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు రజిత, దేవేందర్, శివకుమార్, గణేశ్, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

ఆత్మకూరు : మండలంలోని అక్కంపేటకు చెందిన పెండ్లి సారంగం (55) పురుగుల మందు తాగి ఆత్మహత్యకు యత్నించగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతి చెందాడు. ఎస్సై తిరుపతి కథనం ప్రకారం.. సారంగం జూలై 31న ఆత్మహత్యకు యత్నించాడు. వరంగల్‌లోని ఎంజీఎం ఆస్పత్రిలో చేర్పగా మంగళవారం మృతి చెందాడు. మృతుడి కుమారుడు రాజు ఫిర్యాదు మేరకు ఆత్మకూరు సీఐ సంతోశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పోరాటాలు

- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి సాంబశివరావు

నర్సంపేట : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సీపీఐ పోరాటాలు నిర్మిస్తోందని ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. నర్సంపేటకు ఆయన వచ్చిన సందర్భంగా పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేశ్, నర్సంపేట మండల కార్యదర్శి యాకూబ్, జిల్లా సమితి సభ్యుడు మియాపురం గోవర్ధన్, నాయకులు గడ్డం యాకయ్య, గడ్డం నాగరాజ, పిట్టల సతీశ్, సురేశ్, రాజు స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 78 ఏళ్లు గడచినా బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆందోళన వెలిబుచ్చారు. నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్నంటుతుండడంతో పేదలు మూడు పూటలా తిండికి సైతం నోచుకోని దుస్థితి రాష్ట్రంలో నెలకొందని చెప్పారు. ఈనెల 19 నుంచి 22వ తేదీ వరకు మేడ్చల్ జిల్లాలో నిర్వహించనున్న పార్టీ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై రాష్ట్ర మహాసభల్లో చర్చించి కార్యాచరణ రూపొందించనున్నట్టు తెలిపారు.

ఐక్యతతోనే పద్మశాలి కులస్తుల అభివృద్ధి

నర్సంపేట : ఐక్యతతోనే పద్మశాలి కులస్తుల అభివృద్ధి సాధ్యమని పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు గాజుల సాంబయ్య, ప్రధాన కార్యదర్శి బాల్నె జగన్ తెలిపారు. పట్టణంలోని ద్వారకపేటలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంబయ్య, జగన్ మాట్లాడారు. పట్టణ కమిటీని మరింత బలోపేతం చేసేలా కులస్తుల ఇళ్లకు వెళ్లి సభ్యత్వ నమోదు చేపడతామని తెలిపారు. పద్మశాలి కులస్తులు విద్య, వైద్యం, ఉద్యోగం, ఉపాధి, తదితర రంగాల్లో ఉన్నతంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఆ దిశగా సంఘం కార్యాచరణ చేపడుతుందని తెలిపారు. పట్టణంలో సంఘాన్ని మరింత బలోపేతం చేస్తామన్నారు. కార్యక్రమంలో సంఘం జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ రాంపెల్లి లింగమూర్తి, నాయకులు బాసాని సుదర్శన్, బలభద్ర రవీందర్, పెండెం రాజు, పెండెం భాస్కర్, పెండెం వెంకన్న, పెండెం నరేందర్, సామల కమలాకర్, ఆడెపు చంద్రశేఖర్, ఆడెపు రాజయ్య, సమ్మయ్య, బంక పరమేశ్, తుమ్మ ఏకాంబ్రం, ఆడెపు రమేశ్, మార్త రాజేందర్, గుల్లపెల్లి సుధాకర్, వడిచర్ల సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

విద్యాసంస్థల్లో వసతులకు ప్రాధాన్యం

- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేట : ప్రభుత్వ విద్యాసంస్థల్లో వసతుల కల్పనకు కాంగ్రెస్ పార్టీ, రాష్ట్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్నట్టు స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులకు గీతాంజలి విద్యా సంస్థల అధినేత వి.సుబ్బారావు సహకారంతో సమకూర్చిన క్రీడా దుస్తులను ఎమ్మెల్యే మాధవరెడ్డి మంగళవారం పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలను సందర్శించి తరగతి గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ స్కూళ్లు, కళాశాలల్లో అవసరమైన స్టాఫ్ రూమ్, వెయిటింగ్ హాల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చొరవ తీసుకుంటోందని తెలిపారు. ప్రభుత్వ కళాశాలకు నూతన భవనాన్ని త్వరలో నిర్మింపజేస్తామని చెప్పారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను వినియోగించుకోవాలని, క్రమశిక్షణతో చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు.



విద్యార్థినికి క్రీడా దుస్తులు అందజేస్తున్న ఎమ్మెల్యే

పంటల సాగులో సస్యరక్షణ కీలకం

- హార్టికల్చర్ అధికారులు శ్రీనివాస్‌రావు, అనసూయ

పర్వతగిరి : పంటల సాగులో సస్యరక్షణ చర్యలు కీలకమని హార్టికల్చర్ శాఖ అధికారులు శ్రీనివాస్‌రావు, అనసూయ స్పష్టం చేశారు. మండలంలోని చింతనెక్కొండలో ఆ శాఖ మండల అధికారి అరుణతో కలిసి జిల్లా అధికారులు మంగళవారం పసుపు సాగు విధానాన్ని, కూరగాయల తోటలను సందర్శించి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులకు సూచనలు, సలహాలు అందించారు. పంటల సాగులో వస్తున్న నూతన ఒరవడులను అందిపుచ్చుకోవాలని సూచించారు. రైతులను చైతన్యవంతం చేసే దిశగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. రైతులు పంటల సాగుపై అవగాహన పెంచుకుని అధిక దిగుబడులు సాధించాలని చెప్పారు. కార్యక్రమంలో రైతులు సూరినేని శ్రీనివాస్‌రావు, తాళంశెట్టి శంకర్, నల్లపు రాములు, భూక్య విజేందర్, గడ్డం సుధాకర్, సూరినేని సుధీర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

ఎరువుల వినియోగంలో అవగాహన అవసరం

- వ్యవసాయ శాస్త్రవేత్త నాగభూషణం

గీసుకొండ : ఎరువుల వినియోగంలో రైతులకు అవగాహన ఉండాలని వ్యవసాయ శాస్త్రవేత్త నాగభూషణం అన్నారు. రైతు విజ్ఞాన కేంద్రం, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం మండలంలోని పలు గ్రామాల్లోని పంట చేలను మంగళవారం సందర్శించి పరిశీలించింది. ఈ సందర్భంగా శాస్త్రవేత్త నాగభూషణం రైతులకు సూచనలు అందించారు. పంట చేలకు ఎరువులను తక్కువ మోతాదులో ఎక్కువ సార్లు వేస్తే అధిక ప్రయోజనం ఉంటుందని తెలిపారు. వరిలో గడ్డి జాతి కలుపు మొక్కల నివారణకు సిఫార్సు చేసిన మందులను పిచికారీ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఓ హరిప్రసాద్ బాబు, శాస్త్రవేత్తలు విజయభాస్కర్, విశ్వతేజ, ఏఈఓలు సంపత్, రజని, తదితరులు పాల్గొన్నారు.



పంట చేలను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తలు

ముర్రుపాలు శిశువుకు శ్రేష్ఠం



రాయపర్తి : మాట్లాడుతున్న విజయలక్ష్మి



నర్సంపేట : మాట్లాడుతున్న అంగన్‌వాడీ టీచర్



పర్వతగిరి : మాట్లాడుతున్న మంజు భార్గవి

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి

రాయపర్తి : ముర్రుపాలు శిశువుకు శ్రేష్ఠమని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి తెలిపారు. మండలంలోని పెర్కవేడు–2 అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం నిర్వహించిన తల్లిపాల వారోత్సవాలకు ఆమె హాజరై మాట్లాడారు. ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పౌష్టికాహార ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు వైట్ల త్రివేణి, రజిత, ఆశ కార్యకర్తలు గారె వీరమ్మ, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

నర్సంపేట : మండలంలోని ఉప్పరపల్లిలోని అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి అంగన్‌వాడీ టీచర్ విజయలక్ష్మి మాట్లాడారు. తల్లి పాలతో శిశువు ఆరోగ్యం మెరుగు పడుతుందని తెలిపారు. ముర్రుపాలు రోగ నిరోధక శక్తి పెంచుతాయని చెప్పారు. శిశువుకు ఆర్నెళ్ల వయస్సు వచ్చే వరకు తల్లిపాలు మాత్రమే పట్టించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఊడుగుల రజిత, స్థానిక ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు వేదప్రకాశ్, అంగన్‌వాడీ ఆయాలు నీలమ్మ, కట్టమ్మ, శారద, తదితరులు పాల్గొన్నారు.

పర్వతగిరి : మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ గోల్కొండ మంజు భార్గవి మాట్లాడారు. శిశువుకు పుట్టినప్పటి నుంచి ఆర్నెళ్లపాటు తల్లిపాలు తప్ప ఏ ఇతర ద్రవ పదార్థాలు అందించొద్దని తెలిపారు. పుట్టిన గంటలోపు ముర్రుపాలు పట్టించాలని చెప్పారు. కార్యక్రమంలో ఏఎన్ఎం ఏస్తేర్, ఆశ వర్కర్ ప్రశాంతి, అంగన్‌వాడీ ఆయా భాగ్యలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కిరాణా వర్తక సంఘం వార్షికోత్సవం

నర్సంపేట : పట్టణంలోని కిరాణా వర్తక సంఘం భవనంలో సంఘం 60వ వార్షికోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు దాసరి నర్సింహారెడ్డి మాట్లాడారు. 1965 నుంచి కిరాణ, బట్టల వ్యాపార సంఘాలు కలిసి కొనసాగాయని తెలిపారు. అనంతరం 2005 నుంచి కిరాణా వర్తక సంఘం కొనసాగుతోందని చెప్పారు. ఇప్పటివరకు అధ్యక్ష, ఉపాధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా ఏకగ్రీవంగా ఎన్నికుంటున్నట్టు తెలిపారు. సంఘాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తామన్నారు. అనంతరం సంఘం సభ్యులను నూతన వస్త్రాలు, మెమొంటోతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పుట్టా రామస్వామి, సోల్తి చిన్న సాంబయ్య, గందె శ్రీనివాస్ గుప్తా, వజినేపల్లి లక్ష్మయ్య, బుస్సా భిక్షపతి, పుల్లూరి లక్ష్మీనారాయణ, సోల్తి వెంకట రాజ్‌కుమార్, బండి వేణు, పుల్లూరి వేణు, గాదగోని భిక్షపతి గౌడ్, శ్రీరాముల పోశెట్టి, కొడకండ్ల శ్రీధర్, శింగిరికొండ మనోహర్, మల్యాల నవీన్‌కుమార్, రాచర్ల నాగరాజు, మల్యాల రాజు, బీరవెల్లి శంకర్ లింగం, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అధ్యక్షుడు నర్సింహారెడ్డి